క్లుప్తంగా

కాంగ్రెస్ మేనిఫెస్టోను బీఆర్ఎస్ కాపీ కొట్టింది



మాట్లాడుతున్న పట్టణ అధ్యక్షుడు వెంకన్న

జమ్మికుంట: కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను కాపీ కొట్టిన బీఆర్ఎస్ మాయమాటలతో ప్రజలను మరోసారి మోసం చేయాలని చూస్తోందని, ప్రజలు కాంగ్రెస్ వైపు ఉన్నారని పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న అన్నారు. పట్టణంలోని ఆయన నివాసంలో శుక్రవారం మాట్లాడారు. సర్వేలన్నీ కాంగ్రెస్‌కు అనుకూలంగా చూపిస్తున్నాయని, రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చాక గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ మైనారిటీ సెల్ చైర్మన్ సలీం పాషా, సీనియర్ నాయకులు పోతుల శ్రీనివాస్, పందిళ్ల శంకర్, చిలువేరు రాజమౌళి, కొత్తూరి సాగర్, గొట్టె ప్రభుదాస్, అశోక్, మురళి, ప్రకాశ్, అంజి, మహేందర్, లింగారావు, సురేశ్, ప్రవీణ్, ప్రభాకర్ పాల్గొన్నారు.

పింఛన్ మార్పుపై విచారణ



విచారణ చేస్తున్న లెంకల రాధ

రామడుగు: రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదకు మంజూరు చేసిన వృద్ధాప్య పింఛన్‌ను మరో వ్యక్తికి బదిలీ చేయడంపై మండలంలోని వెదిర గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం డీఆర్‌డీఏ జిల్లా అధికారి లెంకల రాధ విచారణ జరిపారు. గ్రామానికి చెందిన వంగల మల్లారెడ్డికి వృద్ధాప్య పింఛన్ మంజూరు కాగా ఇదే గ్రామానికి చెందిన మరో వ్యక్తికి మే నెలలో అధికారులు రోల్‌బ్లాక్ పేరుతో మార్పు చేశారు. పింఛన్ రాకపోవడంతో అధికారులు రికార్డులను మార్పు చేసి అన్యాయం చేశారని మల్లారెడ్డి కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై పూర్తి స్థాయిలో విచారణ జరపాలని డీఆర్‌డీఏకు ఆదేశాలు జారీ చేశారు. పూర్తి స్థాయి విచారణ చేసి నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని విచారణాధికారి తెలిపారు.

పాడి రైతులకు బోనస్



బోనస్ అందిస్తున్న వెంకట్‌రెడ్డి

శంకరపట్నం: మండలంలోని కొత్తగట్టులో పాడి రైతులకు కరీంనగర్ డెయిరీ గ్రామ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి శుక్రవారం బోనస్ అందజేశారు. పాడిగేదెల పెంపకం చేపడుతున్న రైతులను ప్రోత్సహించేందుకు దసరా సందర్భంగా బోనస్ అందించామని పేర్కొన్నారు.

డబుల్ రోడ్డు నిర్మాణంలో బీఆర్ఎస్ విఫలం



మాట్లాడుతున్న బొద్దు సునీల్

గన్నేరువరం: గుండ్లపల్లి నుంచి గన్నేరువరం మీదుగా పొత్తూరు వరకు డబుల్ రోడ్డు నిర్మాణం ఏమైందని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బొద్దు సునీల్ ప్రశ్నించారు. మండల కేంద్రంలో మాట్లాడుతూ రోడ్డు నిర్మాణం పూర్తిచేసి ఓట్లు అడుతామని చెప్పిన బీఆర్ఎస్ మాట నిలుపుకోవాలన్నారు. పది నెలల నుంచి ఇదిగో అదిగో అంటూ సాగదీశారని, అసమర్థపాలనతో వాహనదారులు, ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో విశ్వాసం పెరిగిందని, రాష్ట్రంలో అధికారంలో వచ్చిన వెంటనే డబుల్ రోడ్డు పనులు చేపడుతామన్నారు. సమావేశంలో గ్రామశాఖ అధ్యక్షుడు చింతల శ్రీధర్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొలుపుల రవి, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి కూన కొమురయ్య, యువజన సంఘం మండల అధ్యక్షుడు అజయ్, శ్రీకాంత్, ప్రశాంత్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

సైదాపూర్: మండలంలోని అమ్మనగుర్తిలో కాంగ్రెస్ పార్టీ సైదాపూర్ మండల మాజీ అధ్యక్షుడు పల్లేని రవీందర్‌రావు సోదరుడు వెంకట్రావ్ అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యులను హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దొంత సుధాకర్, ఎంపీటీసీ లంక దాసరి అరుణమల్లయ్య, ఆదిరెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

బకెట్, నీటి సంపుల్లో | బతుకమ్మ నిమజ్జనం

- వివిధ గ్రామాల్లోని చెరువుల వద్ద బతుకమ్మ ఘాట్లు నిర్మించని ప్రజాప్రతినిధులు
- రాష్ట్రం ఏర్పడి పదేళ్లు కావస్తున్నా పట్టించుకోని వైనం
- ఏటా ఇబ్బంది పడుతున్న మహిళలు
- పండుగ సంబురం ఆవిరైపోతోందని ఆడపడుచుల ఆవేదన



బతుకమ్మ ఘాట్లు నిర్మించని సింగాపూర్ గ్రామంలోని చెరువు



సిర్సపల్లి గ్రామంలోని చెరువు కట్టపై ఇరువైపులా పిచ్చి మొక్కలు

హుజూరాబాద్‌రూరల్: రాష్ట్రంలోని మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకొనే పండగ బతుకమ్మ. పదిహేను రోజుల పాటు చిన్నా పెద్దా తేడా లేకుండా ఉత్సాహంగా బతుకమ్మ ఆడిపాడుతారు. అదే ఉత్సాహంతో బతుకమ్మ నిమజ్జనం చేయాడానికి ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. కొన్ని చెరువుల్లో బతుకమ్మ నిమజ్జనం చేసేందుకు ఘాట్లు లేకపోవడంతో మహిళలు అవస్థలు పడుతున్నారు. రాష్ట్రం ఏర్పడి పదేళ్లు కావస్తున్నా చెరువుల వద్ద కనీస ఏర్పాట్లు చేయకపోవడం విస్మయాన్ని కలిగిస్తోంది.

పట్టణాల నుంచి పల్లెలకు

పట్టణాల నుంచి పల్లెలకు వచ్చిన చిన్నారులు, యువత, మహిళలు బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నారు. గ్రామాల్లోని ప్రధాన కూడళ్ల వద్ద తిరొక్క పూలతో అందంగా ముస్తాబు చేసిన బతుకమ్మల చుట్టూ ఆడిపాడుతున్నారు. రెండుమూడు రోజుల్లో పెద్ద బతుకమ్మ పండుగ ఈ నేపథ్యంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం, అధికారులు చెరురువుల వద్ద ఏర్పాట్లు ఎప్పుడు చేస్తారని మహిళలు ప్రశ్నిస్తున్నారు.

ముళ్ల పొదలు, మట్టి రోడ్లు

మండలంలో 23 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. దాదాపుగా 19 జీపీల్లోని చెరువుల వద్ద ఘాట్లు లేవు. పలు గ్రామాల్లో చెరువులు, కుంటలు ప్రజలకు సమీపంలో ఉండగా మరికొన్ని దూరంగా ఉన్నాయి. ప్రజలకు సమీపంలో ఉన్న చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేసేందుకు ఘాట్లు లేకపోగా చెరువు కట్టలపై ఇరువైపులా ముళ్లపొదలు, దారి అధ్వానంగా తయారై నడవటానికి వీలు లేకుండా మారిపోయాయి. మరికొన్ని చోట్ల చెరువు కట్టలపై వెళ్లేందుకు దారి ఉన్న చెరువులోకి దిగేందుకు వీలుగా మెట్లు లేకపోవడంతో నిమజ్జనానికి ఇబ్బందులు తప్పడం లేదు.

రోడ్డు సరిగా లేదు



గ్రామశివారులో చెరువు ఉన్నప్పటికీ అక్కడికి వెళ్లేందుకు రోడ్డు సరిగా లేదు, విద్యుత్ దీపాలు లేకపోవడంతో ఇంట్లోనే బతుకమ్మ ఆడి బకెట్‌లో నిమజ్జనం చేస్తున్నాం. చెరువుల వద్ద ఏర్పాట్లు చేస్తే ర్యాలీగా వెళ్లి భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేసేవాళ్లం.

– అనపురం మణెమ్మ, దమ్మక్కపేట

సదుపాయాలు లేవు



పట్టణాలనుంచి వచ్చినవారు తొమ్మిది రోజులు ఉత్సాహంగా బతుకమ్మ ఆడిపాడుతారు. అనంతరం బతుకమ్మను నీ టి లో నిమజ్జనం చేయాలి. కానీ ఊరిలో ఉన్న చెరువు దగ్గరికి వెళ్దామంటే సరైన సదుపాయాలు లేవు. ఇళ్లల్లోని నీటిసంపుల్లో బతుకమ్మ నిమజ్జనం చేస్తుంటే బాధేస్తొంది.

– కోల మానస, చెల్పూర్

బీఆర్ఎస్ ఎస్సీసెల్ శంకరపట్నం ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్



నియామకపత్రం అందజేస్తున్న రసమయి

శంకరపట్నం: బీఆర్ఎస్ ఎస్సీసెల్ శంకరపట్నం మండల ప్రధాన కార్యదర్శిగా మెట్‌పల్లి గ్రామానికి చెందిన అంతడ్పుల శ్రీనివాస్‌ను నియమించినట్లు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తెలిపారు. ఈమేరకు శుక్రవారం నియామకపత్రం అందజేశారు. ఈసందర్భంగా శ్రీనివాస్ తన నియామకానికి సహకరించినందుకు మండల అధ్యక్షుడు మహిపాల్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

యాదవ మహాసభ చొప్పదండి మండల అధ్యక్షుడిగా ఐలయ్య



చొప్పదండి: యాదవ మహాసభ చొప్పదండి మండల అధ్యక్షుడుగా మండలంలోని ఆర్నకొండకు చెందిన రాపెల్లి ఐలయ్య యాదవ్ ఏకగ్రీవంగా నియామకమయ్యారు. ఉపాధ్యక్షులుగా పంబాల తేజ, వేల్పుల మల్లయ్య యాదవ్, పానుగంటి ఆగయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శిగా దాడి సదయ్య, ట్రెజరర్‌గా సంకరి మోహన్, కార్యదర్శిగా ఆవుల రాజయ్య, తొట్ల గంగయ్య, సందవేని సతీశ్, తంగెళ్ల రాజయ్య, తదితరులు ఎన్నికయ్యారు.

ఆధ్యాత్మికం





చొప్పదండి: మార్కండేయ ఆలయంలో కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు, శ్రీచక్ర ప్రతిష్ఠాపనలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

సరస్వతి ఆలయంలో పూజలు

చొప్పదండి: మండల కేంద్రంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో మూల నక్షత్రం పురస్కరించుకొని శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ అమ్మవారికి పట్టువస్త్రాలు, ఒడిబియ్యం సమర్పించారు. పట్టణంలోని మార్కండేయ ఆలయంలో మహిళలు కుంకుమపూజలు చేశారు. మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి, పూజారి జగన్‌మోహన్ స్వామి, సేవాదళ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీచక్ర ప్రతిష్ఠాపన మహోత్సవం

గన్నేరువరం: మండలంలోని ఖాసీంపేట గ్రామం శ్రీమానసాదేవి ఆలయంలో శ్రీచక్ర ప్రతిష్ఠాపన మహోత్సవం శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా చివరి రోజు ఆలయ ప్రధాన అర్చకులు మామిడాల నాగసాయిశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, సహకార సంఘం చైర్మన్ తన్నీరు శరత్‌రావు, జెడ్పీటీసీ మాడుగుల రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ గన్నేరువరం మండల అధ్యక్షుడు గంప వెంకన్న, రైతుబంధు సమితి కోఆర్డినేటర్ బద్దం తిరుపతిరెడ్డి, ఎస్సై చందా నరసింహారావు హాజరయ్యారు. అనంతరం వీరిని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, చైర్మన్ చంద్రారెడ్డి, డాక్టర్ బద్దం తిరుపతిరెడ్డి, సర్పంచ్ గంప మల్లీశ్వరీ, ఎంపీటీసీ ఎలేటి స్వప్న, ఉప సర్పంచ్ బద్దం సంపత్‌రెడ్డి, కాంతాల విక్రమ్ రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

దుర్గామాతకు ప్రత్యేక పూజలు

జమ్మికుంట: మున్సిపల్ పరిధి అబాది జమ్మికుంట శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం దుర్గామాత మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారిని నిమ్మకాయలు, గాజులతో సుందరంగా అలంకరించారు. వేదపడితులు డింగరి ప్రవీణ్‌కుమార్, ఎలబాక ఫణిశర్మ, విజయ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. గోదావరిఖనికి చెందిన విజయ, శంకర్ దంపతులు శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి మూల విరాట్‌కు రెండువందల యాభై గ్రాముల వెండి వడ్డాణం సమర్పించారు. కార్యక్రమంలో గురుస్వామి మాగంటి భాస్కర్, ఆకుల రాజేందర్, మహేందర్, రామన్న, ఐలేశ్, సంపత్, తిరుపతి, మోహన్, ప్రవీణ్, గణేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

శ్రీసరస్వతి దేవి అవతారంలో దర్శనమిచ్చిన దుర్గామాత

ఇల్లందకుంట: మండల కేంద్రంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత సరస్వతిదేవి అవతారంలో దర్శనమిచ్చారు. అనంతరం మహా చండీయాగం నిర్వహించా. కార్యక్రమంలో కట్టంగూర్ రాంస్వరన్‌రెడ్డి, దుర్గా స్వాములు కౌశిక్, సాయికుమార్, హరీశ్, దుర్గాప్రసాద్, విజయబాబు, రమేశ్, నరేశ్, రాజు, వినయ్, ప్రణీత్, రవికిరణ్, తరుణ్ పాల్గొన్నారు.



ఇల్లందకుంట: మహాచండీయాగంలో భక్తులు



జమ్మికుంట: మొక్కులు చెల్లిస్తున్న స్వాములు

మాయమాటలతో మోసపోవద్దు



వెదిరలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవిశంకర్

రామడుగు: ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల సంక్షేమం ధ్యేయంగా పనిచేస్తున్నారని, రైతులకు మరింత మేలు, సంక్షేమ పథకాలందాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తెలిపారు. మండలంలోని వెదిర, దేశరాజ్‌పల్లి, వన్నారం, కొక్కెరకుంట గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారని, మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ఎమ్మెల్యేగా రెండోసారి అవకాశమిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రచారంలో పార్టీ మండల అధ్యక్షుడు గంట్ల జితేందర్‌రెడ్డి, ఎంపీపీ కలిగేటి కవితలక్ష్మణ్, మాజీ ఎంపీపీ మార్కొండ కిష్టారెడ్డి, సర్పంచ్ తీగల సంగీత, మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి తిరుపతి, ఎంపీటీసీ వంచ మహేందర్‌రెడ్డి, రైతుబంధు కమిటీ జిల్లా సభ్యులు వీర్ల సంజీవరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధిని ఓర్వలేక ఆరోపణలు



యువతకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

గన్నేరువరం: మండలంలోని గునుకులకొండాపూర్ గ్రామంలోని వివిధ పార్టీలకు చెందిన యువత శుక్రవారం జెడ్పీటీసీ మాడుగుల రవీందర్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు గూడెల్లి ఆంజనేయులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పేదలు, రైతులు, మహిళల సంక్షేమానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందన్నారు. ప్రతిపక్షాలు అభివృద్ధిని ఓర్వలేక ఆరోపణలు చేస్తున్నాయని అన్నారు. కార్యక్రమంలో మానకొండూర్ నియోజకవర్గ కన్వీనర్ లింగాల మహేందర్‌రెడ్డి, యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు గూడూరి సురేశ్, గ్రామశాఖ అధ్యక్షుడు న్యాలపట్ల శంకర్, సంపత్, ప్రశాంత్‌గౌడ్, దేవరాజ్, హరీష్, భాను, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గడపగడపకూ కాంగ్రెస్



ప్రచారంలో మేడిపల్లి సత్యం

రామడుగు: మండలంలోని గుండి గ్రామంలో శుక్రవారం గడపగడపకూ కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ చొప్పదండి నియోజకవర్గ ఇన్‌చార్జి మేడిపల్లి సత్యం నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. ఎమ్మెల్యే రవి శంకర్ అవినీతి అక్రమాలకు కేరాఫ్‌గా నిలిచారని, వందల కోట్లు అక్రమంగా సంపాదించాడని అన్నారు. అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. మండల అధ్యక్షుడు తిరుపతి, జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్రసత్య ప్రసన్నరెడ్డి, రాములు గౌడ్, బుచ్చన్న, రమేశ్, హరీశ్, శ్రీనివాస్, బాపిరాజు, సుదర్శన్, దిలీప్, రవి, శంకర్, శ్రీనివాస్, అజయ్, భువన్ పాల్గొన్నారు.

శంకరపట్నం: మండలంలోని కాచాపూర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటికీ ఆరు గ్యారంటీ పథకాలను ప్రచారం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గట్టు తిరుపతి, నాయకులు తిరుపతి, శంకర్ తదితరులు ఉన్నారు.

హుజూరాబాద్ జిల్లా చేయాలి



మాట్లాడుతున్న జేఏసీ నాయకులు

వీణవంక: హుజూరాబాద్‌ను జిల్లాగా ఏర్పాటు చేయాలని జిల్లా సాధన, జేఏసీ కన్వీనర్ భీమోజు సదానందం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. జిల్లా ఏర్పాటుతో వైద్య,విద్య, ఉపాధి రంగాల్లో అపార అవకాశాలు వస్తాయన్నారు. అనంతరం వీణవంక అడ్‌హక్ కమిటీ కన్వీనర్‌గా స్వామియాదవ్, కో కన్వీనర్లుగా ప్రకాశ్, మధునయ్య, లక్ష్మయ్య, చిన్నవేణికుమార్ యాదవ్, మహేందర్‌రెడ్డి నియామకమయ్యారు. నాయకులు ఈశ్వర్‌రెడ్డి, వెంకట్రాజం, సతీష్, రవితేజ, మహ్మద్ రఫీ, రమేష్, రవీందర్‌రెడ్డి, మల్లయ్యయాదవ్ పాల్గొన్నారు.

బతుకమ్మ వేడుకలు



బతుకమ్మ ఆడుతున్న మహిళలు



కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో...

మానకొండూర్‌రూరల్: మండలంలోని శ్రీనివాస్‌నగర్, రాఘవాపూర్‌లో సద్దుల బతుకమ్మ ఘనంగా నిర్వహించారు. ఈగ్రామాల్లో ఏడు రోజులకే సద్దుల బతుకమ్మ నిర్వహించడం ఆనవాయితీ.

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని సింగపూర్ గ్రామం కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కందుకూరి శంకర్ అన్నారు. అనంతరం మహిళా అధ్యాపకులు, విద్యార్థినిలు ఉత్సాహంగా బతుకమ్మ ఆడిపాడారు. ఈకార్యక్రమంలో సమన్వయ కర్త గౌరీ పుండలిక్, అధ్యాపకులు పాల్గొన్నారు.

పూలు కొనుగోలు చేసిన విప్ సతీమణి శాలిని

జమ్మికుంట: పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి సతీమణి శాలిని శుక్రవారం పూలు కొనుగోలు చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణలో గొప్ప పండుగ బతుకమ్మను మహిళలు సంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజలందరికి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో అభివృద్ధి, సంక్షేమం అందించే బీఆర్ఎస్ గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు లావణ్య,దీప్తి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సద్దుల బతుకమ్మ ఏర్పాట్లు పరిశీలన

సంస్కృతి, సాంప్రదాయలతో గొప్పగా జరుపుకునే పండుగ సద్దుల బతుకమ్మ అని మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం, నాయిని చెరువు, విలీన గ్రామాలు కొత్తపల్లి, ధర్మారం, రామన్నపల్లిలో సద్దుల బతుకమ్మ ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పూలతో బతుకమ్మను పేర్చి పూజించే గొప్ప సాంప్రదాయం తెలంగాణలోనే ఉందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పిట్టల శ్వేత, ఆర్‌ఐ సంతోశ్, సిబ్బంది పాల్గొన్నారు.



పూలు కొనుగోలు చేస్తున్న విప్ సతీమణి శాలిని

విశ్వరూపం మహాసభ విజయవంతం చేయండి

చొప్పదండి: ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 7న హైదరాబాద్‌లో జరిగే మాదిగ విశ్వరూపం మహాసభను విజయవంతం చేయాలని ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి అనిల్ మాదిగ కోరారు. ఈ నెల 23న హుజూరాబాద్‌లో జరిగే విశ్వరూప పాదయాత్ర పోస్టర్‌ను మండల కేంద్రంలో శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ మండల కన్వీనర్ లింగంపల్లి శ్రీనివాస్, కొత్తూరి సదానందం, గంగనరేశ్, సందీప్, కనకమ్మ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీకి ఘన స్వాగతం



స్వాగతం పలికేందుకు తరలివచ్చిన కాంగ్రెస్ నాయకులు

రామడుగు: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ బస్సుయాత్ర శుక్రవారం ఉదయం మండలంలోని వెదిర గ్రామానికి చేరుకోవడంతో చొప్పదండి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. బస్టాండ్ వద్దకు చేరుకోగానే పూలు చల్లగా రాహుల్‌గాంధీ అభివాదం చేస్తూ వెళ్లారు. గీత కార్మికుడు భైరగోని తిరుమల్‌గౌడ్ రాహుల్‌కు మోకు అందజేశారు. కార్యక్రమంలో ఎస్సీ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర కన్వీనర్ వెన్న రాజమల్లయ్య, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పులి ఆంజనేయులుగౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉప్పుల అంజనీప్రసాద్, మాజీ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, నేరెళ్ల శారద, సత్యప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.